జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 20 మే 2026 పేజీలు : 14





2 లో..

## ప్రతిభావంతులకు నగదు పురస్కారం



## త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తిచేయాలి : జడ్పీ సీఈఓ శిరీష.

**నడిగూడెం ,మే 19, ప్రజా జ్యోతి:**

నడిగూడెం మండల కేంద్రంలో నిర్మిస్తున్న ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ షెడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి బి శిరీష తెలిపారు.స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా మంజూరైన 40 లక్షల రూపాయలతో నడిగూడెం మండల కేంద్రంలో నిర్మిస్తున్న ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ షెడ్డు నిర్మాణ పనులను నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ తో కలిసి మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ షెడ్డు నిర్మాణ పనులలో నాణ్యతలు పాటించాలని కాంట్రాక్టర్ కు సూచించారు.ఆమె వెంట జిల్లా పరిషత్ ఉప ముఖ్య కార్య నిర్వహణ అధికారి మహాలక్ష్మి,ఎంపీడీవో మాల్సూర్ నాయక్,ఎంపీఓ విజయలక్ష్మి, పంచాయతీరాజ్ ఏఇ లావణ్య,పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, ఉపసర్పంచ్ ఎలుగూరి నాగరాజు,వార్డు సభ్యులు దున్నా లింగయ్య,గుండు మహేందర్ ప్రసాద్ ఉన్నారు.



## ప్రజా కవి వాకిటి రాంరెడ్డికి ఘన సన్మానం

**ఆత్మకూర్ ఎం, మే 19 (ప్రజాజ్యోతి):**


ప్రజా కవి వాకిటి రాంరెడ్డిని శ్రీ రామలింగేశ్వర స్వామి నాట్య కళామండలి కళాకారులు ఘనంగా సన్మానించారు. సాహిత్య, సామాజిక రంగాల్లో ఆయన చేస్తున్న సేవలను కొనియాడుతూ కళాకారులు శాలువాతో సత్కరించి అభినంద నలు తెలిపారు. ఈ సందర్భంగా వాకిటి రాంరెడ్డి ప్రముఖ కవి కూరల విఠలాచార్య జీవిత చరిత్ర పుస్తకాలను రామలింగేశ్వర స్వామి నాట్య కళామండలి కళాకారులకు అందజేశారు. సాహిత్య చరిత్రను యువతకు చేరవేయడంలో ఇలాంటి పుస్తకాలు ఎంతో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కళామండలి సభ్యులు, సాహిత్యాభిమానులు, పాల్గొన్నారు.

## శాంతినగర్‌లో ప్రత్యేక చెక్‌పోస్ట్ ఏర్పాటు...

### బక్రీద్ సందర్భంగా పశువుల అక్రమ రవాణాపై పోలీసుల ప్రత్యేక నిఘా...

**అనంతగిరి మే 19 (ప్రజాజ్యోతి):**

బక్రీద్ పండుగ నేపథ్యంలో పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు శాంతినగర్ ప్రాంతంలో పోలీసులు ప్రత్యేక చెక్‌పోస్ట్ ఏర్పాటు చేశారు.



చెక్‌పోస్ట్ వద్ద వెళ్లే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ అనుమానాస్పద రవాణాపై నిఘా కొనసాగిస్తున్నారు.చెక్‌పోస్ట్ ఏర్పాటును పట్టణ సీఐ శివశంకర్ స్వయంగా పరిశీలించి పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా అనుమానాస్పద కార్యకలాపాలపై సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సుధీర్ కుమార్, ఏఎస్ఐ జానీ మియా , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజల వద్దకే పోలీస్..

పిర్యాదు దారులతో మర్యాదగా వ్యవహరించాలి.. అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు నూతనకల్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ..

2 లో..

## సల్లంగా సూడు... బంగారు మైసమ్మ తల్లీ....!


7


2

## సమస్యల సాధనకై సమ్మె బాట పట్టిన వివోఏలు


2

## నెలాఖరులోగా 90శాతం ఎస్ ఐ ఆర్ మ్యాపింగ్ పనులు పూర్తి చేయాలి - తహసిల్దార్ పి. శ్రీనివాస్

# ప్రజల వద్దకే పోలీస్..

## పిర్యాదు దారులతో మర్యాదగా వ్యవహరించాలి..

## అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు

## నూతనకల్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ..

**నూతనకల్.. మే 19 (ప్రజాజ్యోతి):**

అక్రమ రవాణాపై ప్రతిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నామని సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ అన్నారు.. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు.. రిసెప్షన్ సెంటర్ నందు రికార్డుల నిర్వహణ, ఆన్లైన్ ఫిర్యాదుల నిర్వహణ పరిశీలించారు.. రికార్డులను తనిఖీ చేసి కేసులు పెండింగ్ ఉండకుండా ఎప్పటికప్పుడు దర్యాప్తు పూర్తి చేయాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫిర్యాదు దారులతో పోలీస్ సిబ్బంది మర్యాదగా మాట్లాడాలని, వారి సమస్యలను క్లుప్తంగా విన వారికి భరోసా కల్పించాలని సూచించారు.. ఫిర్యాదులపై వెంటనే కేసులు నమోదు చేసి ప్రజలకు నమ్మకం కలిగించాలని.. కేసుల చేధించడంలో అలస్యం చేయవద్దన్నారు.. ప్రజల వద్దకే వెళ్లి పోలీస్ సేవలు అందించాలని తెలిపారు.. అదే విధంగా పోలీస్ సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఉన్న అధికారుల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు.. సిబ్బంది సంక్షేమానికి



ఎల్లప్పుడూ కృషి చేస్తానని పేర్కొన్నారు.. స్టేషన్ ఆవరణంలో పోలీస్ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.. అనంతరం నేరాలకు పాల్పడుతూ అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారిపై జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రత్యేక నిఘా ఉంచి బైండోవరు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.. గ్రామాలను ప్రశాంత వాతావరణంలో ఉంచాలని తెలిపారు.. గ్రామాలలో దొంగతనాలు నేరాలను నివారించడానికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అందుకు ఆయా గ్రామాల ప్రజలను చైతన్య పరిచే విధంగా సిబ్బంది చురుకుగా పని చేయాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్నకుమార్, సీఐ నాగేశ్వరరావు, స్థానిక ఎస్సై నాగరాజు, ఆర్ఎస్ఐ శేఖర్ రెడ్డి, స్థానికి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రతిభావంతులకు నగదు పురస్కారం

**ఆలేరు మే 19 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మాటూరులో 2025-26 విద్యా సంవత్సరంలో పదవతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు కౌండిన్య కళ్యాణ వేదిక ఆధ్వర్యంలో నగదు పురస్కారం అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరవెల్లి శ్రీకాంత్ రెడ్డి తెలిపారు . ప్రతిభ చూపిన విద్యార్థులకు తమ కుమారుడు అంబట్ అయాన్ తేజ్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా కౌండిన్య కళ్యాణ వేదిక ఆధ్వర్యంలో నరేందర్ సార్ చొరవతో నగదు పురస్కారాన్ని అందించిన గచ్చుబాయి నాగరాణిని ప్రధానోపాధ్యాయులు గారు అభినందించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జన్నె సిద్దులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలో చదివి ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిస్తూ ఇంత మంచి ఫలితాలు రావడానికి తోడ్పడిన పాఠశాల ఉపాధ్యాయుల కృషిని కొనియాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పట్ల రమేష్,వార్డు సభ్యులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సమస్యల సాధనకై సమ్మె బాట పట్టిన వివోఏలు

**ఆత్మకూరు(ఎం), మే 19 (ప్రజాజ్యోతి):**

తమ సమస్యల పరిష్కారం కోసం యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో వివోఏలు (గ్రామ సంఘం అసిస్టెంట్లు) సమ్మె బాట పట్టారు. వివోఏ జేఏసి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయం ముందు వివోఏలు నిరసన కార్యక్రమం నిర్వహించి రిలే నిరాహార దీక్షలకు దిగారు. ఈ సందర్భంగా వివోఏల సంఘం జిల్లా అధ్యక్షురాలు మోలుగురి శిరీష మాట్లాడుతూ.. గత ఇరవై ఏండ్లుగా గ్రామ సంఘాల అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ తమకు ఉద్యోగ భద్రత కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించడం కష్టంగా మారిందన్నారు. వివోఏలకు కనీస వేతనంగా రూ.20 వేల జీతం ఇవ్వాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అర్హులైన వివోఏలకు సీసీలుగా పదోన్నతులు ఇవ్వాలని, వివోఏలపై కత్తిలా వేలాడుతున్న జీవో 58ను సవరించి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ దీక్షల్లో వివోఏల సంఘం నాయకులు మర్యాల నాగభూషణం, వేముల నర్సింహ్మా, తవిటి స్వప్న, పాశం శ్యామల, ఎస్ఆర్ కిషన్, కానుకుంట్ల శ్రీనివాస్, ఎం జయమ్మ, పోలేపాక భాగ్యమ్మ, కోరకొప్పుల సుధాకర్, నోముల సరిత, కొమ్ము సుచరిత, భూషి ఉపేంద్ర, మద్రిపల్లి ప్రమీల, ఏశబోయిన లావణ్య, ఎం విజయలక్ష్మి, ఉప్పల విజయ, నామాల రాజు, కే మౌనిక, యాస మహేశ్వరీ, జీడిమల్ల సునీత పాల్గొన్నారు.

## యోగా సాధనతో మానసిక వికాసం

**హాలియా,మే19(ప్రజా జ్యోతి)**

యోగా సాధనతో దైనందిన జీవితంలో ఆందోళనలు తగ్గిపోయి మానసిక ప్రశాంతత ఏకాగ్రత మెరుగుపడతాయని హాలియా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి అన్నారు.హాలియా పట్టణంలో దమ్మ యోగ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యోగ శిక్షణ తరగతులను మంగళవారం ప్రారంభించారు.యోగా సాధకులతో కలిసి యోగ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నిత్యం సాధన చేయడం ద్వారా మనసును ప్రశాంతంగా ఉంచి ఆందోళన భయాలను దూరం చేస్తుందని తెలిపారు.ఏకాగ్రత పెరిగి మెదడు చురుకుగా పనిచేస్తుందని పేర్కొన్నారు.యోగా శిక్షణ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని నిర్వాహకులు సైదయ్య గురూజీ తెలిపారు.



# నెలాఖరులోగా 90శాతం ఎస్ ఐ ఆర్ మ్యాపింగ్ పనులు పూర్తి చేయాలి - తహసిల్దార్ పి. శ్రీనివాస్

మిర్యాలగూడ,మే 19, ( ప్రజాజ్యోతి ): ఓటర్ జాబితా విస్తృత సవరణ (ఎస్ఐఆర్)మ్యాపింగ్ పనులు నెలాఖరులోగా 90 శాతం పూర్తి చేయాలని మిర్యాలగూడ తహసీల్దార్ పి.శ్రీనివాస్ కోరారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన సూపర్ వైజర్లు, బూత్ లెవెల్ ఆఫీసర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో మ్యాపింగ్ 55.85 శాతం, మండలంలో 78.5 శాతం రెండు కలిపి 70.25 శాతం జరిగిందని అన్నారు.



మిర్యాలగూడ శాసనసభనియోజకవర్గంలో 70.23 శాతం మ్యాపింగ్ జరిగిందన్నారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం మ్యాపింగ్ నిర్వహించి నెలాఖరు లోగా పూర్తి చేయాలని కోరారు. తమ పనులు పక్కకు పెట్టి పూర్తి చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్లుఎండి.అబ్బాస్, కల్పన, జూనియర్ అసిస్టెంట్ శ్రావణిలు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన అంజన పల్లి గ్రామ సర్పంచ్ కందుల వెంకటేశ్వర్లు.

**త్రిపురారం మే 19( ప్రజా జ్యోతి )**

త్రిపురారం మండల కేంద్రంలోని అంజన పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ కందుల వెంకటేశ్వర్లు గారు ఉపసర్పంచ్ బుర్రి ఎల్లయ్య గారు వార్డు మెంబర్లు బూర శ్రీనివాస్ మడుపు కొండలు , కందుల శీను పాల్తి రవి సీసీ రోడ్డు పనులను ఘనంగా ప్రారంభించారు అట్టి కార్యక్రమానికి గ్రామ పెద్దలు పుట్ల వెంకటేశ్వర్లు బాల శీను పద్మ వెంకటేశ్వర్లు గ్రామ అధ్యక్షుడు ఎల్లయ్య మరియు కాంగ్రెస్ యూత్ నాయకులు మడుపు బంగారి మడుపు మహేష్ మడుపు శీను పాల్గొన్నారు.



## హార్టికల్చర్ పాలిటెక్నిక్‌లో ప్రవేశాలకు ఆహ్వానం

**గరిడేపల్లి, మే 19(ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలోనీ గడ్డిపల్లి డా. ఘంటా గోపాల్ రెడ్డి హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాలలో 2026–27 విద్యా సంవత్సరానికి 40 సీట్ల ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైనట్లు కళాశాల యాజమా న్యం వెల్లడించింది.40 సీటు టీజీ –పాలిసెట్ – 2026లో అర్హత సాధించిన విద్యార్థులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.రెండేళ్ల ఇంగ్లీష్ మీడియం డిప్లొమా ఇన్ హార్టికల్చర్ కోర్సులో ఆధునిక వ్యవసాయ విధానాలు,ఉద్యాన పంటల సాగు,సాంకేతిక పరిజ్ఞానం,ప్రాక్టికల్ శిక్షణతో కూడిన నాణ్యమైన విద్య అందించనున్నట్లు తెలిపారు.అనుభవ జ్ఞులైన అధ్యాపకుల పర్యవేక్షణలో విద్యార్థులకు మెరుగైన శిక్షణ ఇవ్వడంతో పాటు భవిష్యత్తులో వ్యవసాయ,ఉద్యాన రంగాల్లో ఉపాధి అవకాశాలు పొందేలా ప్రత్యేక మార్గదర్శకత్వం కల్పించనున్నట్లు పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉద్యాన రంగంలో ఉత్తమ భవిష్యత్తును అందించే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రవేశాలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం సీ.హెచ్.నరేష్ ఉద్యాన శాస్త్రవేత్త,కెవికె గడ్డిపల్లి 9603268682, 9121557037 సంపాదించాలన్నారు.

## ఇంధన ధరల పెంపుతో ప్రజలపై భారం

**గరిడేపల్లి,మే 19 (ప్రజా జ్యోతి):**




పెట్రోల్,డీజిల్ ధరల పెంపుతో సామాన్య ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుగులోతు నీలాహేమ్లా నాయక్ అన్నారు.మంగళవారం గరిడేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ ఇంధన ధరల పెరుగుదల కారణంగా రవాణా ఖర్చులు పెరిగి నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటి కే వంటగ్యాస్ ధరలతో ఇబ్బంది లు పడుతున్న ప్రజలకు తాజా పెంపు మరింత భారంగా మారిందని తెలిపారు.ఉద్యోగులు, చిన్న వ్యాపారులు,ఆటో డ్రైవర్లు, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వం వెంటనే ఇంధన ధరలను నియంత్రించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

**హాలియా,మే19(ప్రజా జ్యోతి)**

జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ వారి హక్కుల సాధన కొరకు సంఘం అండగా నిలుస్తుందని టియూ డబ్ల్యుజేయూ నాగార్జునసాగర్ నియోజకవర్గ యూనియన్ అధ్యక్షుడు వద్దిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం హాలియా పట్టణంలో టియుడబ్ల్యుజే (ఐజేయూ) సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం పోరాడుతామని తెలిపారు ప్రస్తుతం మీడియా రంగం అనేక సవాళ్లను ఎదుర్కొంటుందని జర్నలిస్టుల భద్రత సంక్షేమం గుర్తింపు కార్డులు ఆరోగ్య సదుపాయాలు గృహస్థలాలు వంటి అంశాలపై సంఘం నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని అన్నారు. జర్నలిస్టుల ఐక్యతతోనే హక్కుల సాధన సాధ్యమవుతుందని అందరూ సంఘటితంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జర్నలిస్టులు నాతి శ్రీనివాస్, మహమ్మద్ కరీం,నామ లింగయ్య, మహమ్మద్ అబ్రార్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ పి ఎఫ్ ఆధ్వర్యంలో ఆసుపత్రిలో పండ్లు పంపిణీ





**నాగార్జునసాగర్,మే,19 ప్రజా జ్యోతి**

నాగార్జునసాగర్ నందికొండ పట్టణం లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్ 99 కార్యక్రమంలో భాగంగా నాగార్జునసాగర్ ఎస్ పి ఎఫ్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, మజ్జిగను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎస్ పి ఎఫ్ నాగార్జునసాగర్ విభాగం అసిస్టెంట్ కమాండెంట్ బి రాజు మాట్లాడుతూ ఎస్ పి ఎఫ్ డైరెక్టర్ జనరల్ స్వాతి లక్రా,జోన్ డిఐజి మాధవరావు సూచనల మేరకు నాగార్జునసాగర్ లోని కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు,మజ్జిగను పంపిణీ చేశామన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్ 99 కార్యక్రమంలో భాగంగా సాగర్ ఎస్ పి ఎఫ్ విభాగం రక్తదాన శిబిరాలు, స్వచ్ఛభారత్,10కె రన్ లాంటి పలు కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకతను చాటుకుందాన్నారు.మంగళవారం నిర్వహించిన పండ్లు పంపిణీ కార్యక్రమంలో కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రి సూపరెండెంట్ హరికృష్ణ,జెన్కో ఎస్ పి ఎఫ్ ఆర్ ఐ ప్రతాప్



నాయుడు,నాగార్జునసాగర్ డ్యాం ఎస్ పి ఎఫ్ ఆర్ ఐ శ్రీనివాసరావు,జెన్కో మరియు సాగర్ డ్యాం ఎస్పీఎఫ్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# హస్తం గూటికి ఉపసర్పంచ్..!

## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



**దామరచర్ల, మే 19,( ప్రజాజ్యోతి ):**

దామరచర్ల మండలంలోని కల్లేపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ పార్టీ ఉపసర్పంచ్ ధీరావత్ హుస్సేన్ నాయక్ మంగళవారం బిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. బంగారు మైసమ్మ తల్లి నూతన గుడి నిర్మాణ పనులను ప్రారంభించేందుకు గ్రామానికి చేరుకున్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) సమక్షంలో ఆయన కాంగ్రెస్ పార్టీలోకి చేరేందుకు సిద్ధం కాగా, పార్టీ కండువా కప్పి హుస్సేన్ ను సాధరంగా ఆహ్వానించారు ఎమ్మెల్యే బిఎల్ఆర్. కొన్ని నెలల కింద జరిగిన స్థానిక ఎన్నికల్లో గ్రామంలో బి ఆర్ఎస్ పార్టీ విజయం సాధించగా, సర్పంచిగా ధీరావత్ రజిత మల్లు నాయక్ ఎన్నిక కాగా, ఉప సర్పంచ్ గా హుస్సేన్ నాయక్ ఉన్నారు. కాగా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, అదేవిధంగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే బిఎల్ఆర్ పనితీరుకు ఆకర్షితుడనై, ఆయనతో కలిసి పని చేసేందుకు బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు హుస్సేన్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్, మాజీ ప్రజా ప్రతినిధులు జనార్ధన్ నాయక్, నెహ్రూ నాయక్, సైదా నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ నాయుడు,బొత్తలపాలెం సర్పంచ్ ఇంజం నర్సిరెడ్డి, చిలుకూరి బాలకృష్ణ, గాలం వెంకన్న, దస్రు నాయక్,వెంకటేశ్వర్లు నాయక్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.



# నత్త నడకన డబుల్ రోడ్డు నిర్మాణం.. ప్రజలకు వాహనాదారులకు తీవ్ర ఇబ్బందులు

## అధ్వానంగా మారిన డబల్ రోడ్డు పరిస్థితి

ఆత్మకూర్, ఎం మే 19 (ప్రజా జ్యోతి)



మండల కేంద్రంలోని ప్రధాన రహదారి నుంచి హై స్కూల్ వరకు చేపట్టిన డబుల్ రోడ్డు నిర్మాణ పనులు నత్తనడకన సాగుతుండటంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సుమారు 17 నెలలుగా కొనసాగుతున్న ఈ పనులు ఇప్పటికీ పూర్తికాకపోవడంతో రహదారి దుస్థితి మరింత అధ్వాన్నంగా మారింది. 20 రోజుల క్రితం రోడ్డు ఒకవైపు సీసీ నిర్మాణ పనులు చేపట్టినప్పటికీ అది పూర్తి కాకముందే సగంలోనే వదిలేసి అత్త లేకుంట వెళ్లిన సదరు కాంట్రాక్టర్ ఇదిలా ఉండగా మరోవైపు పనులు మధ్యలోనే నిలిచిపోయి. దీంతో రోడ్డుపై ఎక్కడికక్కడ గుంతలు ఏర్పడి, దుమ్ము దూళి ఎక్కువై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. వాహనదారులు ప్రజలు ఆ రహదారిపై ప్రయాణిస్తుంటే ఎక్కడ ప్రమాదం అవుతుందో అని భయం మరింత పెరిగిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అసంపూర్తిగా వదిలేసిన నిర్మాణ పనుల కారణంగా ప్రతిరోజూ ట్రాఫిక్ అంతరాయ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడితే రోడ్డు మొత్తం బురదమయంగా మారి ప్రయాణం కష్టసాధ్యంగా మారుతోందని వాహనదారులు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి డబుల్ రోడ్డు నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# కష్టపడ్డందుకు ఫలితం దక్కింది

ఆలేరు మే 19 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శారాజిపేట గ్రామంలో నిరుపేద కుటుంబంలో యాదగిరి యాదమ్మ లకు శ్రమ శక్తి అవార్డు గ్రహీత గా పేరు తెచ్చుకున్న చిలుకు స్వామి అతి చిన్న వయసులోనే చదువులో ఆసక్తి కనపరిచి గ్రామంలో స్వచ్ఛంద సేవ కార్యక్రమం చేసినందుకుగాను ఫలితంగా శ్రమశక్తి అవార్డు మంత్రి వివేక వెంకటస్వామి ఆధ్వర్యంలో అందుకున్నారు. చదువుతోపాటు గ్రామంలో చాలా స్వచ్ఛంద సేవ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. తెలంగాణ సాధన కోసం పోరాటం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చిలుకు స్వామి ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. రాష్ట్ర సాధన కోసం చేసిన పోరాటంలో వారి పాత్ర ఎంతో గొప్పది. ప్రజల సమస్యలపై పోరాడుతూ తన సేవలను కొనసాగిస్తున్నారు. రైల్వే కార్మికుల హక్కుల కోసం పోరాడుతూ వారికి న్యాయం అందించేందుకు కృషి చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ఎప్పటికప్పుడు ముందుంటున్నారు. తెలంగాణ ఉద్యమంలో సోషల్ సర్వీసెస్ చేసి ఉద్యమంలో పాల్గొని తెలంగాణ రాష్ట్రం రావడానికి తన వంతు కృషి చేశారు. 2013 సంవత్సరంలో జరిగిన రైల్వే రిక్రూట్మెంట్ సెల్ పరీక్షలో ఉత్తీర్ణులై ట్రక్కు మెయిన్ గా ఉద్యోగం ప్రారంభించారు ఉద్యోగంలో చేరిన తర్వాత రైల్వే కార్మికుల సమస్యలపై చురుగ్గా స్పందిస్తూ ట్రేడ్ యూనియన్ లో కీలక పాత్ర పోషించారు. వారి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. కార్మికుల సంక్షేమ కోసం ఎన్నో పోరాటాలు చేశారు. 2024 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో యూనియన్ లో కీలక బాధ్యతలు చేపట్టారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేశారు. తన నాయకత్వ ప్రతిభతో అందరి ప్రశంసలు అందుకున్నారు. మజూరు యూనియన్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ శంకర్రావు ఆచరణలో అంచలంచలుగా ఎదిగి యూనియన్ లో వివిధ స్థాయిలో పనిచేస్తూ డాక్టర్ చిలుకు స్వామిగా 2023 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో సొసైటీ డైరెక్టర్గా ఎన్నికయ్యారు. సొసైటీ ద్వారా కార్మికులకు రుణాలు సేవలు అందిస్తూ వారి జీవితాల్లో మార్పు తీసుకొచ్చారు. యూనియన్ కూడా కీలకపాత్ర పోషిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేశారు. 42,000 మంది రైల్వే కార్మికులకు 2000 కోట్ల రుణాలు సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా 42,000 మంది సభ్యులకు సేవలు అందిస్తూ వారిలో 30 వేల మంది కార్మికులకు వేల కోట్ల రూపాయల రుణాలను అందించారు. ఈ సేవలు ద్వారా కార్మికుల ఆర్థిక స్థితి మెరుగుపడింది. లక్షల పథకం రైల్వే కార్మికుల సంక్షేమ కోసం ఆయన నిరంతరం కృషి చేశారు. భవిష్యత్తులో ఇంకా పెద్ద స్థాయిలో సేవలు అందించాలని లక్ష్యంతో ముందుకు సాగారు. సమాజానికి ఆదర్శంగా నిలుస్తూ యువతకు ప్రేరణగా మారారు. శారాజిపేట గ్రామంలో మిత్ర యువజన సేవా సంస్థ స్థాపించి ఆ సంస్థ ద్వారా గ్రామ అభివృద్ధి విద్య ఆరోగ్య సేవలను అందిస్తూ సమాజ సేవలో ముందంజలో నిలిచారు. ఇటీవల చిలుకు ఫౌండేషన్ చైర్మన్ నీరషా నామకరణం చేసి గ్రామంలో యువతకు కావలసిన మెటీరియల్ అందిస్తున్నారు. క్రికెట్ కిట్లు క్రీడాకారులకు అందిస్తూ క్రీడలు ప్రారంభించారు. కష్టపడి చదివి పదవి పొందినందుకు గ్రామానికి రుణపడి ఉంటానన్నారు. ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో వారి సతీమణి నీరషా వార్డు సభ్యులుగా ఎన్నికయ్యారు. గ్రామంలో యువత చెడు అలవాట్లకు బానిస కాకూడదని యువతని ఒక్క దగ్గరికి చేర్చి అవగాహన కల్పిస్తున్నారు. గ్రామ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు.



# ప్రతి ఇంటి వివరాలు నమోదు చేయాలి

## జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు

ఆలేరు మే 19 ప్రజా జ్యోతి



ప్రతి ఇంటి యొక్క వివరాలు నమోదు చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు అన్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలో జరుగుతున్న జనగణన కార్యక్రమాన్ని పరిశీలించి .ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఇంటి యొక్క వివరాలను నమోదు చేయాలని నమోదులో ప్రతి ప్రశ్న యొక్క సమాధానాని ఇంటి వారి నుండి ఎన్యుమరేటర్లు సేకరించాలని ఎటువంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని పూర్తి స్థాయిలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ విధులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున వీలైనంతవరకు ఉదయం వేళలోని విధులు నిర్వహించాలని ఎన్యూమరేట్ లకు సూచించారు. ఈ కార్యక్రమశీలో మున్సిపల్ సెన్సెస్ చార్జ్ ఆఫీసరఁడ కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి , మాస్టర్ ట్రైనర్ దూదల వెంకటేష్ , సూపర్వైజర్ పోరెడ్డి రంగయ్య , ఎన్యూమరేట్ లు సుదర్శన్ , శ్రీనివాస్ మున్సిపల్ వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి కి 1773 ర్యాంకు

మోత్కూరు, మే 19 (ప్రజా జ్యోతి)



ఇటీవల వెలువడిన ఈఏపి సెట్ ఫలితాల్లో మోత్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి పెసరు అభిరాంరెడ్డి 1773 ర్యాంకు సాధించగా, బి పి సి లో కొల్లోజు రాజశ్రీ 26,849 ర్యాంకు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఆర్ రవీందర్ మంగళవారం విలేకరులకు తెలిపారు. అలాగే వెనుకబడిన తరగతుల వసతి గృహంలో ఉండి ద్వితీయ సంవత్సరం హెచ్ఈసి గ్రూపులో ఉత్తమ మార్కులు 949/1000 తెచ్చుకున్న కళాశాల విద్యార్థి పి శివశంకర్ కు హైదరాబాదులో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఉత్తమ ప్రతిభా పురస్కారం కింద రూ.10 వేల నగదు, ప్రశంసా పత్రంతో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా సన్మానం పొందినట్లు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఈ ఏపీ ర్యాంకు సాధించిన పెసరు అభిరామిరెడ్డిని, ప్రతిభా పురస్కారం పొందిన పి. శివశంకర్ ను కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. రవీందర్, లెక్చరర్ల బృందం అభినందనలు తెలియజేశారు.

# రాజ్యాంగ ఫలాలు ప్రతి ఒక్కరికి దక్కాలి.

నడిగూడెం, మే 19, ప్రజా జ్యోతి :




మండలంలోని తెల్లబల్లి గ్రామం లో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని సోమవారం బీసీ,ఎస్సీ,ఎస్టీ జేఏసీ ఛైర్మన్ విశారదన్ మహారాజ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల రక్షణకై అందరూ ఐక్యంగా పోరాడాలన్నారు.అత్యధిక (90%)జనాభా కలిగిన బీసీ, ఎస్సి, ఎస్టీ లకు దక్కాల్సిన వాటా కేవలం నాలుగు శాతం ఉన్న అగ్రవర్ణాల చేతిలోకి పోయిందని ఆవేదన వ్యక్తం చేశాడు.అగ్రవర్ణాల పై రాబోయే రోజులలో జరిగే పోరాటం లో సబ్బండా వర్గాలు కలిసి రావాలని విజ్ఞప్తి చేశాడు.

# కల్వర్టు మూసివేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి



**మోత్కూర్, మే 19 (ప్రజా జ్యోతి):**

మున్సిపల్ పరిధిలోని జామచెట్ల బావి కి వెళ్లే దారిలో ప్రభుత్వ కల్వర్టు నుండి వరద నీరు వెళ్లకుండా పెద్ద ఎత్తున అక్రమంగా అడ్డుగా మట్టి పోసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని సదరు రైతులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై స్థానిక మున్సిపల్ కమిషనర్ కి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, మట్టి తొలగించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. వరద నీరు సాఫీగా వెళ్లేందుకు ప్రభుత్వ నిధులతో గత 30 ఏండ్ల క్రితం నిర్మించిన కల్వర్టు కి అడ్డుగా మట్టి పోయడంతో ఎగువ ప్రాంతాన ఉన్న తమ చెల్కల్లో వరద నీరు పెద్ద ఎత్తున నిలిచే అవకాశం ఉందని రైతులు వాపోయారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి కల్వర్టు కి అడ్డుగా పోసిన మట్టిని తక్షణమే తొలగించాలని రైతులు ధబ్బేటి చంద్రమౌళి, రమేష్, సత్యనారాయణ, సుదర్శన్, నారాయణ, శ్రీనివాస్, రాములు, సోంబాబు లు కోరారు.

# కాపు గాసిన ఖాకీలు...6 అక్రమ ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**మిర్యాలగూడ, మే 19,( ప్రజాజ్యోతి ):**

అక్రమఇసుకు రవాణా అరికట్టేందుకు నడుంబిగించిన రూరల్ పోలీసులు కాపుగాసి 6 అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్లను అదుపులోకి తీసుకున్న సంఘటన మంగళవారం మండలంలోని కామేపల్లిగూడెం శివారులో జరిగింది. రూరల్ ఎస్సై ఎం లక్ష్మయ్య తెలిపిన వివరాల మేరకు అక్రమ ఇసుక,మట్టి రవాణా లకు అడ్డుకట్ట వేసేందుకు ఉన్నతాధికారుల ఆదేశంతో నిరంతరం నిఘా ఏర్పాటు చేశామని దీనిలో భాగంగా మంగళవారం తడకమళ్ళ - కామేపల్లిగూడెం బ్రిడ్జి వద్ద పెట్రోలింగ్ సిబ్బందికి మూసి నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న 6 ట్రాక్టర్లు కనిపించడంతో అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలించి, ట్రాక్టర్ల డ్రైవర్ లైన కామేపల్లి గూడెం గ్రామానికి చెందిన శ్రీరాముల రాము, నారబోయిన మహేష్, పూసపాటి సతీష్, శ్రీరాముల శ్రీను, తడకమళ్ళ కు చెందిన బుచ్చాల సతీష్, కళ్లెం ఎల్లయ్య లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై లక్ష్మయ్య తెలిపారు. మండలంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎవరైనా ఇసుక, మట్టి అక్రమ రవాణాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



# సోలార్ విద్యుత్ వినియోగంతో అభివృద్ధి సాధ్యం

**ఆలేరు, మే 19(ప్రజా జ్యోతి):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని రైతు వేదికలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సూర్య ఘర్ యోజన సోలార్ పథకంపై అవగాహన కార్యక్రమాన్ని తెలంగాణ పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గృహ అవసరాల కోసం సోలార్ విద్యుత్ వినియోగం, పథకం ద్వారా లభించే సబ్సిడీలు, పర్యావరణ పరిరక్షణ, విద్యుత్ బిల్లుల తగ్గింపు వంటి అంశాలపై రైతులు, గ్రామస్తులకు అధికారులు సమగ్రంగా వివరించారు. సూర్య ఘర్ యోజన ద్వారా సాధారణ ప్రజలు తమ ఇళ్లపై సోలార్ ప్యానెల్లు ఏర్పాటు చేసుకొని విద్యుత్ ఖర్చులను గణనీయంగా తగ్గించుకోవచ్చని తెలిపారు. ఈ పథకం పర్యావరణ పరిరక్షణతో పాటు స్వచ్ఛమైన విద్యుత్ ఉత్పత్తికి దోహదపడుతుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రజలు ప్రభుత్వ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సోలార్ వ్యవస్థల వినియోగంతో దీర్ఘకాలికంగా విద్యుత్ వ్యయం




తగ్గడంతో పాటు ప్రత్యామ్నాయ ఇంధన వనరుల వినియోగం పెరిగి గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్పీడీసీఎల్ ఏడీఈ రవి, ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, ఎంపీవో అనురాధ, కొలనుపాక గ్రామ సర్పంచ్ బేడబోయిన యాకమ్మ, బ్రాంచ్ మేనేజర్ రాజు, వార్డు సభ్యులు, వీబీ కే లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్ఫూర్తి ప్రదాత చత్రపతి శివాజీ...! - ఎమ్మెల్యే బి ఎల్ ఆర్



## జటావత్ తండాలో శివాజీ విగ్రహావిష్కరణ

**మిర్యాలగూడ, మే 19,( ప్రజాజ్యోతి ):**

ధైర్యానికి,పట్టుదలకు యువతకు స్ఫూర్తి ప్రదాత చత్రపతి శివాజీ మహారాజ్ అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలం జటావత్ తండా లో ధర్మ రక్షకుడు, హిందూ సామ్రాజ్య స్థాపకుడు, ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహా ప్రతిష్ఠ మహోత్సవంలో ఆయన పాల్గొని,విగ్రహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాజీ మహారాజ్ కేవలం ఒక వ్యక్తి కాదు ఆయనో అజేయమైన శక్తి, ఒక చరిత్ర, మరియు ధైర్యానికి ప్రతీక ఆయన జీవితం మనకు ఎన్నో గొప్ప పాఠాలను నేర్పుతుందన్నారు.పరాయి పాలనను ఎదిరించి, హిందూ స్వరాజ్యాన్ని స్థాపించినమహనీయుడు మన శివాజీ అని అన్నారు. శత్రువుల స్త్రీలను సైతం తల్లీ గా గౌరవించిన గొప్ప సంస్కృతి శివాజీ మహారాజ్ ది అని అన్నారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ వెనకడుగు వేయని దృఢ సంకల్పం, ప్రజల సంక్షేమాన్ని కోరుకునే పరిపాలనా దక్షత ఆయన సొంతమన్నారు. శివాజీ మహారాజ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంత వైభవంగా నిర్వహించిన యువతకు, కమిటీ సభ్యులకు మరియు గ్రామ ప్రజలందరికీ నా ప్రత్యేక అభినందనలు



తెలిపారు. శివాజీ మహారాజ్ చూపిన ధైర్య సాహసాలు, దేశభక్తి మనందరికీ ఎల్లప్పుడూ తోడుగా ఉండాలని కోరుకుంటున్నానన్నారు. అనంతరం స్థానికులతో కలిసి నృత్యాలు చేశారు. దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# పెట్రోల్ డీజిల్ రేట్లను వెంటనే తగ్గించాలి :సిపిఎం మండల కమిటీ సభ్యులు కోమాండ్ల గురువయ్య

నిడమానూరు,మే 19(ప్రజాజ్యోతి): పేద ప్రజలపై భారాలు మోపే పెట్రోల్ డీజిల్ రేట్లను వెంటనే తగ్గించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులకు మండల కార్యదర్శి కందుకూరి కోటేశ్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నిడమనూరు మండల కేంద్రంలో పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పెంచిన డీజిల్ పెట్రోల్ ధరలకు నిరసనగా ఆటో లాగుతూ నిరసన తెలియజేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్నింటి ధరలను విపరీతంగా పెంచి పేద ప్రజలపై భారతం అవుతుందని, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ వ్యక్తులకు అనుకూలమైనటు వంటి నిర్ణయాలు చేస్తున్నారని అన్నారు. గ్యాస్ కొరత ప్రజలను వేధిస్తుంటే, అన్ని ధరలను పెంచి, ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పి ప్రభుత్వం క్రమంగా పరిపాలనా బాధ్యతలను వదిలేసి, పార్టీని పెంచుకోవడంలోనే దృష్టి పెట్టిందని అన్నారు. పాలన చేతకాక దేశ ప్రజలకు పొదుపు సూక్తులు వల్లిస్తున్నారని అన్నారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించకపోతే దేశ ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని వారు హెచ్చరించారు. ఈ



కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కోమాండ్ల గురువయ్య, నల్లబోతు సోమయ్య,ఆకారపు నరేష్, మలికంటి చంద్రశేఖర్, వెంపటి మహేష్,కొంచెం శేఖర్, కోదండ చరణ్ రాజ్, వింజమూరి శివ, బొడ్డులింగయ్య, గుప్త శ్రీనివాస్ రెడ్డి, నడ్డి నాగరాజు, వెంకటమ్మ,సాంబయ్య, మేరమ్మ, తదితరులు, పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి.

### ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఆకస్మిక తనిఖీ..

### లారీల కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత నిర్వాకులదే..

### అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్ తేజస్..

**నూతనకల్.. మే 19 (ప్రజాజ్యోతి):**

ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ దాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు.. మంగళవారం మండల పరిధిలోని ఎర్రపహాడ్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు కలెక్టర్.. ఐకేపీ సెంటర్ ను పరిశీలించి రైతులతో ముచ్చటించారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎగుమతి చేసిన మిల్లుల యాజమానులతో అధికారులు



చర్చించి లారీలు తొందరగా దిగుమతి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.. కొనుగోలు కేంద్రాలకు లారీల కొరత, బస్తాల కొరత లేకుండా చూడాల్సిన భాద్యత నిర్వాహకులదేనని అన్నారు.. వర్ష పరిస్థితులు ఉన్నందున రైతు సోదరులందరూ తమ ధాన్యమును కొనుగోలు అయ్యేంతవరకు తగు జాగ్రత్తలు తీసుకొని, తార్పాలిన్ కవర్లతో కప్పి ఉంచే విధంగా కేంద్ర నిర్వాహకులు చూసుకోవాలని ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత, ఆయా శాఖల అధికారులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు రైతులు తదితరులు ఉన్నారు..

# గర్భిణీలకు మెరుగైన వైద్యం అందించాలి: కలెక్టర్ అనురాగ్ జయంతి

### తంగడపల్లి పీహెచ్సీ ఆకస్మిక తనిఖీ

### దామెరలో నూతన భవన పనులు వేగవంతం చేయాలని ఆదేశం

**చౌటుప్పల్, మే 19 ( ప్రజా జ్యోతి):**

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్సీ) యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవల వివరాలను మండల వైద్యాధికారి డాక్టర్ కాటంరాజును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఓపీ రిజిస్టర్లను, మందుల నిల్వలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఆసుపత్రికి వచ్చిన గర్భిణులతో నేరుగా మాట్లాడి.. వారి ఆరోగ్య పరిస్థితులను, ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్యం అందించాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం దామెర గ్రామంలో నిర్మాణంలో ఉన్న నూతన భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు. పనుల ప్రగతిపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ.. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి పంచాయతీరాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శేఖర్ రెడ్డి, ఈఎండీ డాక్టర్



మనోహర్, వైద్యాధికారులు డాక్టర్ యశోద, డాక్టర్ సుమన్ కళ్యాణ్, తహసీల్దార్ (ఎంఆర్ఓ) వీరబాయి, స్థానిక సర్పంచ్ శ్రీధర్, ఉపసర్పంచ్ నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



# పీడిత ప్రజల కోసం పోరాడటమే సుందరయ్యకు నిజమైన నివాళి

## సిపిఎం ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం, ప్రభుత్వాసుపత్రిలో పండ్ల పంపిణీ

**ఆలేరు, మే 19(ప్రజా జ్యోతి):**

పీడిత, తాడిత ప్రజల పక్షాన నిలబడి వారి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడటమే మహానేత పుచ్చలపల్లి సుందరయ్యకు నిజమైన నివాళి అని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. మంగళవారం దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతిని పురస్కరించుకుని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ప్రభుత్వాసుపత్రిలో రోగులు, సిబ్బందికి పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్, మహిళా సంఘం జిల్లా నాయకురాలు మోదిగాడి స్వరూప మాట్లాడుతూ సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు. ఆయన జీవితాంతం విప్లవ పంథాలో నడుచుకుంటూ పేదలు, కార్మికులు, రైతుల హక్కుల కోసం నిరంతరం పోరాడారని కొనియాడారు. తన ఇంట్లోనే కూలీల జీతాలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఉద్యమాన్ని ప్రారంభించిన గొప్ప వ్యక్తిత్వం ఆయనదని తెలిపారు. ఉన్నత వర్గ కుటుంబంలో పుట్టినప్పటికీ తన పేరులోని కులాన్ని తొలగించి "సుందరయ్య"గా మార్చుకోవడం ద్వారా సమానత్వ భావనను ఆచరణలో చూపించారని పేర్కొన్నారు. కార్మికులు, కర్షకులు ఐక్యంగా పోరాటాలు నిర్మించినప్పుడే సమాజంలో పెత్తందారీ వ్యవస్థకు ముగింపు పలికి ప్రజా ఉద్యమాలు బలపడతాయని సుందరయ్య బలంగా నమ్మారని అన్నారు. నేటి రాజకీయాల్లో పదవులను వ్యక్తిగత సంపాదన కోసం వినియోగిస్తున్న పరిస్థితుల్లో, పార్లమెంట్ సభ్యుడిగా



ఉన్నప్పటికీ సైకిల్పై పార్లమెంట్కు వెళ్లి నిరాడంబర జీవనానికి నిదర్శనంగా నిలిచారని గుర్తుచేశారు. తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచేలా ఉద్యమాలు నిర్మించారని తెలిపారు. అలాగే తెలంగాణ భవిష్యత్ నీటిపారుదల అవసరాలపై "తెలంగాణ సమగ్ర నీటిపారుదల విధానం" పుస్తకాన్ని రచించి తన దూరదృష్టిని చాటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మోరీగాడి రమేష్, ఘనగాని మల్లేష్, వడ్డేమాన్ బాలరాజు, తాళ్లపల్లి గణేష్, మోరిగాడి అజయ్, కాసుల నరేష్, మహిళా సంఘం నాయకురాలు మొరిగాడి భాగ్యలక్ష్మి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు ఇంతియాజ్ ఇర్ఫానా, డివైఎఫ్ఐ నాయకులు వడ్డేమాన్ విప్లవ్, యాసారపు ప్రసాద్ పాల్గొన్నారు.

# సైకిల్ యాత్ర చేస్తున్న ఎమ్మెల్యే కు సన్మానం

**ఆలేరు మే 19 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామానికి కేంద్రంలో నరేంద్ర మోడీ ఇందరం ధర పెంచినందుకు గాను ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సైకిల్ యాత్ర చేస్తూ రైతుల దగ్గరికి రావడంతో గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చాడ రాజు వారికి కృతజ్ఞతలు తెలియజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం రాజు మాట్లాడుతూ ఇలాంటి ఎమ్మెల్యే ను ఇంతవరకు చూడలేదు అన్నారు. సైకిల్ యాత్ర చేయడం పట్ల గ్రామంలో అభిమానం పెరిగిందన్నారు



# ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులకు కొండేటి శ్రీను**




నిడమనూరు,మే19(ప్రజాజ్యోతి):దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత,ఆదర్శ నాయకులు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి నిడమనూరు మండల కేంద్రంలో మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో . సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులకు కొండేటి శ్రీను మండల కార్యదర్శి కందుకూరు కోటేష్ మాట్లాడుతూ ఆదర్శవంతమైన విలువలతో రాజకీయాలు చేయడం కమ్యూనిస్టులకే సాధ్యమని దీనికి సుందరయ్య జీవితమే ఆదర్శమని అన్నారు. భూస్వామ్య కుటుంబంలో పుట్టినప్పటికీ భూస్వామ్య పెత్తందారి విధానాలకు వ్యతిరేకంగా చిన్ననాటి నుండే పోరాటం చేసిన మహా నాయకుడిని అన్నారు. తెలంగాణలో భూస్వామ్య జమీందారీ రజాకార్లకు వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటం సాగించడంలో కీలకపాత్ర వహించారని, వ్యవసాయ కార్మికులకు కూలీ పెరగాలని, భూమి పంచాలని సంఘం సంఘం పెట్టి కూలి భూమి పోరాటాలు చేశారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కోమండ్ల గురువయ్య,నల్లబోతు సోమయ్య, మల్లికంటి చంద్రశేఖర్, ఆకారపు నరేష్,వెంపటి మహేష్, ఇంజమూరి శివ, కొంచెం శేఖర్, ముత్యాల కేశవులు, కోదండ చరణ్ రాజు, గుప్త శ్రీనివాస్ రెడ్డి,నడ్డి నాగరాజు, బొడ్డు లింగయ్య, వెంకటమ్మ సాంబయ్య మేరమ్మ, తదితరులు ,పాల్గొన్నారు.

# జనావాసాల మధ్య సెల్ ఫోన్ టవర్ ఏర్పాటు చేయవద్దని అభ్యంతరం వ్యక్తం చేస్తూ గ్రామ కార్యదర్శికి దరఖాస్తు చేసినా గ్రామస్తులు

**అనంతగిరి మే 19 (ప్రజాజ్యోతి):**

నివాస గృహాల మధ్య సెల్ఫోన్ టవర్ ను ఏర్పాటు చేయవద్దని మండల పరిధిలోని గోండ్రియాలా గ్రామ ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేశారు. మంగళవారం సెల్ఫోన్ టవర్ నిర్మాణ విషయంపై అభ్యంతర వ్యక్తం చేస్తూ గ్రామపంచాయతీ కార్యదర్శికి దరఖాస్తు అందజేశారు. ఈ క్రమంలో జననివాసాల మధ్య సెల్ టవర్ నిర్మించవద్దని వారు పేర్కొన్నారు. నిర్మాణానికి కేటాయించిన భూమి గ్రామపంచాయతీకి సంబంధించినదని అనుమానం వ్యక్తం చేస్తూ అట్టి భూమినీ కొందరు వ్యక్తులు ఆక్రమించి ఆ స్థలంలో టవర్ నిర్మాణానికి ప్రయత్నిస్తున్నట్లు వారు తెలిపారు. నివాస గృహాలకు సమీపంలో టవర్ నిర్మించడం ద్వారా భవిష్యత్తులో ఆనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, రేడియేషన్ ద్వారా చిన్నపిల్లలకు, వృద్ధులకు ఇబ్బంది కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బలమైన గాలులు, వర్షాలకు నిర్మించబోయే టవర్ ద్వారా ఇబ్బందులు ఎదురవుతాయని నిర్మాణ భద్రత విషయంలో కూడా వారు అభ్యంతరపడ్డారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ పరిధిలో గల భూమిని ఆక్రమించిన విషయంలో సమగ్ర విచారణ జరిపి నిర్మాణ పనులను నిలిపివేయాలని, ఆ భూమిని గ్రామపంచాయతీ కి అప్పగించాలని వారు దరఖాస్తులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో దరఖాస్తును గ్రామపంచాయతీ కార్యదర్శికి అందజేశారు. ఈ విషయంపై గ్రామ పంచాయతీ కార్యదర్శి స్పందిస్తూ టవర్ నిర్మాణానికి సంబంధించి ఎటువంటి అనుమతులు తన నుండి ఇవ్వలేదని గ్రామస్తులు అభ్యంతరం తెలిపిన మేరకు నిర్మాణ పనులు నిలిపివేస్తామని అయన తెలిపారు.


తేది: 15-05-2026

# పీడిత ప్రజల ప్రియతమ నాయకుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి

**మునగాల, మే 19 (ప్రజా జ్యోతి):**



పీడిత ప్రజల ప్రియతమ నాయకుడు, తన జీవితాన్ని ప్రజల సేవకు అంకితం చేసిన మహానేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు పేర్కొన్నారు.
మంగళవారం మునగాల మండల కేంద్రంలోని సీపీఎం పార్టీ సుందరయ్య భవన్‌లో మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సుందరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూస్వామ్య కుటుంబంలో జన్మించినప్పటికీ భూస్వామ్య పెత్తందారీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడిన మహానాయకుడు సుందరయ్య అని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి రథసారథిగా నిలిచిన ఆయన, మచ్చలేని ప్రజానాయకుడిగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. సుందర రామిరెడ్డి అనే తన పేరును "సుందరయ్య"గా మార్చుకుని సాధారణ ప్రజలతో మమేకమైన మహానేతగా ఆయన గుర్తింపు పొందారని తెలిపారు. కార్మిక, వ్యవసాయ కార్మిక సంఘాల ఉద్యమాలతో ప్రారంభమైన ఆయన ప్రజా జీవితం రైతాంగ పోరాటాలతో ముడిపడి ఉందన్నారు. ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, చందా చంద్రయ్య, జిల్లా కమిటీ సభ్యులు షేక్ సైదా, బచ్చులకూర స్వరాజ్యం, మండల కమిటీ సభ్యులు దేశిరెడ్డి స్టాలిన్ రెడ్డి, మండవ వెంకటాద్రి, బోళ్ల కృష్ణారెడ్డి, నందిగామ సైదులు, సరికొండ నాగరాజు, గడ్డం వినోద్, నెమ్మాది మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# సల్లంగా సూడు... బంగారు మైసమ్మ తల్లీ....!

## గుడి నిర్మాణ పనులు ప్రారంభించి.. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బి ఎల్ ఆర్





**దామరచర్ల, మే 19,( ప్రజాజ్యోతి ):**

నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా... ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లేలా..సల్లంగా చూడు బంగారు మైసమ్మ తల్లి... అని వేడుకున్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ ). మంగళవారం మండలంలోని కల్లేపల్లి గ్రామంలో కొలువుదీరిన బంగారు మైసమ్మ తల్లి నూతన దేవాలయ నిర్మాణ పనులను రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు ధీరవత్ స్కైలాబ్ నాయక్ తో కలిసి ఆయన ప్రారంభించారు. భక్తుల కోరికలు తీర్చే కొంగుబంగారమై విరాజిల్లుతున్న బంగారు మైసమ్మ తల్లి ని దర్శించుకునేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి వారంలో ఆది,గురువారాలు వేలాదిగా భక్తులు తరలివస్తారు. భక్తుల సౌకర్యం కోసం గుడిని విశాలంగా నిర్మించేందుకు ప్రభుత్వం,పాలకమండలి నిర్ణయించింది. నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ అధికారులు, కాంట్రాక్టర్ తో కలిసి గుడి నిర్మాణ పనులను పరిశీలించారు. పనులను నాణ్యతతో నిర్ణీత సమయానికి, త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. అనంతరం స్థానిక కాంగ్రెస్ నాయకులతో సమావేశమై గ్రామంలోని సమస్యలు, పరిష్కార మార్గాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి, పాలకమండలి చైర్మన్ ధీరావత్ దస్రు నాయక్, డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ నాయుడు,మాజీ సర్పంచ్ ధీరావత్ జనార్ధన్ నాయక్, మాజీ ఎంపీటీసీ నెహ్రూ నాయక్, వెంకటేశ్వర్లు నాయక్, రామ్మోహన్, బాషానాయక్, తదితరులు పాల్గొన్నారు.



# బాలాజీ రైస్ మిల్ ఆకస్మిక పరిశీలన

## ధాన్యం త్వరితగతిన దిగుమతి చేసి భద్రపరచాలని జిల్లా డిప్యూటీ సీఈవో శిరీష ఆదేశం



**మునగాల మే 19 (ప్రజా జ్యోతి):-**

మునగాల మండలం పరిసర ప్రాంతంలో ఉన్న బాలాజీ రైస్ మిల్లును మునగాల మండల ప్రత్యేక అధికారి, జిల్లా డిప్యూటీ సీఈవో శిరీష ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రైస్ మిల్లులో జరుగుతున్న ధాన్యం దిగుమతి, నిల్వ మరియు మిల్లింగ్ ప్రక్రియలను ఆమె స్వయంగా పరిశీలించి యాజమాన్యానికి పలు సూచనలు చేశారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని లారీలలో ఎక్కువసేపు నిల్వ ఉంచకుండా వెంటనే దిగుమతి చేసి భద్రపరచాలని ఆదేశించారు. ఆలస్యం జరిగితే ధాన్యం నాణ్యత దెబ్బతినే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.రైస్ మిల్ యాజమాన్యంతో మాట్లాడిన శిరీష, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం ధాన్యం నిల్వలు నిర్వహించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పాటించడంతో పాటు, రవాణా మరియు నిల్వ వ్యవస్థను మరింత వేగవంతం చేయాలని సూచించారు. అలాగే మిల్లులో కార్మికుల భద్రత, పరిశుభ్రత చర్యలను కూడా పరిశీలించి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్, దీన్ దయాల్, ఆర్ఐ రామారావు, గ్రామ కార్యదర్శి చంద్రశేఖర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# రాఘవ పార్థివ దేహానికి నివాళులు



**ఆలేరు మే 19 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన బిజెపి పార్టీ సీనియర్ నాయకులు పులిపలుపుల మహేష్ కుమారుడు రాఘవ అంత్యక్రియలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరు అశోక్ గౌడు పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రాఘవ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కృష్ణ, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్, మండల అధ్యక్షులు పూజారి కుమారస్వామి గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి సృజన్ కుమార్, వెంకటేష్, పాసికంటి సంపత్ ,బొట్ల సంపత్, మండల కార్యదర్శి బైరి మహేందర్ గౌడ్, జిల్లా నాయకులు శంకర్, జహంగీర్, రాజు, సందీప్ ,కల్పన ,హరికృష్ణ, సిద్ధులు, రాజు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిపై పెరుగుతున్న విశ్వాసం

## వరుసగా 6 సాధారణ ప్రసవాలు

## వైద్య సిబ్బంది సేవలకు ప్రశంసలు



**నూతనకల్... మే 19 (ప్రజా జ్యోతి):**

ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుతున్న మెరుగైన వైద్య సేవలపై ప్రజల్లో విశ్వాసం రోజురోజుకు పెరుగుతోందని మండల వైద్యాధికారిని డాక్టర్ కీసర ఆశ్రిత రెడ్డి అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పెద్దనేమీల గ్రామానికి చెందిన కనకం త్రిష పురిటి నొప్పులతో ఈరోజు సుమారు 11 గంటలకు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని సాయంత్రం ఐదు గంటలకు సాధారణ డెలివరీ అయినట్లు వారు తెలిపారు తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని వారు తెలిపారు. ప్రజలు ప్రభుత్వ ఆస్పటల్ మీద విశ్వాసానికే నిదర్శనంగా ఆసుపత్రిలో వరుసగా ఆరు సాధారణ ప్రసవాలు విజయవంతంగా నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు.గర్భిణులకు సమయానికి వైద్య పరీక్షలు, తగిన సూచనలు, ప్రసవ సమయంలో వైద్యుల పర్యవేక్షణతో పాటు సిబ్బంది అంకితభావంతో పనిచేయడం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సురక్షిత ప్రసవాలకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులపై ఆధారపడకుండా ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు.వరుసగా ఆరు నార్మల్ డెలివరీలు నిర్వహించడం ఆసుపత్రి వైద్య బృందం పనితీరుకు నిదర్శనమని అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ప్రసూతి వైద్యులు, స్టాఫ్ నర్సులు మరియు ఇతర సిబ్బందిని అభినందించారు.“తల్లి, శిశువు ఆరోగ్యాన్ని కాపాడటం మా ప్రధాన లక్ష్యం. సాధారణ ప్రసవాలపై ప్రజల్లో అవగాహన పెరగడం సంతోషకరం” అని వైద్య సిబ్బంది తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణల డెలివరీలు చేస్తున్న వైద్య సిబ్బందిని స్థానిక సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ అభినందించారు

# ఎస్ఐ లేక ప్రజలకు ఇబ్బందులు

## ఎస్ఐ బి. ప్రవీణ్ కుమార్ బదిలీతో పెండింగ్‌లో పోలీస్ సేవలు

**మునగాల మే 19 (ప్రజా జ్యోతి):-**

మునగాల పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహించిన ఎస్ఐ బి.ప్రవీణ్ కుమార్ ఇటీవల మఠంపల్లి పోలీస్ స్టేషన్‌కు బదిలీ కావడంతో ప్రస్తుతం మునగాల పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ లేకపోవడం ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. స్టేషన్‌లో కీలక బాధ్యతలు నిర్వర్తించే అధికారి లేకపోవడంతో పలు పోలీస్ సేవలు ఆలస్యమవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలు, ఫిర్యాదుల నమోదు, ధృవపత్రాల జారీ, కేసుల విచారణ వంటి అంశాల్లో ఆలస్యాలు ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోందని అంటున్నారు. స్టేషన్‌లో ఎస్ఐ పోస్టు ఖాళీగా ఉండటంతో ఇతర సిబ్బందిపై అదనపు భారం పడుతున్నట్లు సమాచారం. శాంతిభద్రతల పరిరక్షణ, రాత్రి పహారా, వివాదాల పరిష్కారం వంటి అంశాల్లో కూడా ఇబ్బందులు తలెత్తుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి మునగాల పోలీస్ స్టేషన్‌కు త్వరితగతిన కొత్త ఎస్ఐని నియమించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజలకు పోలీస్ సేవలు అంతరాయం లేకుండా అందించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు




## రాజాపేట మండల విద్యార్థులకు సన్మానం

రాజాపేట, మే 19( ప్రజా జ్యోతి ),రాజాపేట మండలం లోని పదవ తరగతి లో 560 కి పైగా మార్కులు సాధించిన అన్ని జిల్లాల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు, వారిని ప్రోత్సహించిన ప్రధానోపాధ్యాయులకు మంగళవారం రవింద్రభారతి లో ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. మండలంలోని దూది వెంకటాపురం విద్యార్థిని గుళ్లెన తేజస్విని,జిహెచ్ ఎం విజయలక్ష్మి ప్రముఖుల చేత సత్కారం పొందారు. ఐ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సుతారపు రవిందర్, తెలంగాణ ఉద్యమనేత కోదండరాం, భువనగిరి ఎంపి కిరణ్ కుమార్ రెడ్డి, ప్రముఖ కార్డియాలజిస్ట్ కస్తూరి శ్రీధర్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త దైవజ్ఞశర్మ, హైదరాబాద్ డిఈఓ రోహిణి, ప్రముఖ మోటివేషనల్ వక్త గంపా నాగేశ్వర్ రావ్, మొదలైన ప్రముఖులు పాల్గొన్నారు.




## బేగంపేటలో ఇందిరమ్మ గృహాల నిర్మాణాల పరిశీలన.

రాజాపేట, మే 19(ప్రజా జ్యోతి ) రాజాపేట మండలంలోని బేగంపేట గ్రామపంచాయతీని ఈరోజు మండల అభివృద్ధి అధికారి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ఏ ఇన్నా రెడ్డి సందర్శించి గ్రామంలో ఇందిరమ్మ పథకం కింద నిర్మాణంలో ఉన్న గృహాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మరియు మండల హౌసింగ్ ఏఈ వివేకానంద పాల్గొని గృహ నిర్మాణాల పురోగతిని అధికారులకు వివరించారు. గ్రామంలో ఇప్పటివరకు మొత్తం 484 గృహాలు మంజూరు కాగా, ప్రస్తుతం 186 ఇండ్ల నిర్మాణం పూర్తయినట్లు హౌసింగ్ ఏఈ తెలిపారు. మిగిలిన గృహాల నిర్మాణాలను కూడా వేగవంతంగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# భూమికోసం...పక్కా ప్లాన్ తో...తల్లి కూతుళ్ళను మట్టుపెట్టారు

## 5గురు నిందితుల అరెస్ట్, పరారీలో మరో ముగ్గురు

## వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి

**మిర్యాలగూడ, మే 18,( ప్రజాజ్యోతి ):**

ఆస్తి కొట్టేసేందుకు పక్కా ప్లాన్ తో తల్లి కూతుళ్ళను దారుణంగా హతమార్చిన కేసును చాకచక్యంగా ఛేదించి ఐదుగురు నిందితులను అరెస్టు చేయగా, మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు మిర్యాలగూడ డిఎస్పి కె. రాజశేఖర్ రాజు తెలిపారు. మంగళవారం మిర్యాలగూడ సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హత్యోదంతాన్ని వెల్లడించారు. హాలియా పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇబ్రహీంపేట గ్రామానికి చెందిన రుద్రాక్ష సుమలత(45) ఆమె కూతురు రుద్రాక్ష లావణ్య (23) లు ఈనెల 17న వ్యవసాయ క్షేత్రంలో దారుణంగా హత్యకు గురయ్యారు. మృతురాలు లావణ్య పేరుమీద 5.24 ఎకరాల భూమి ఉంది. ఆస్తి పంపకాలు, కుటుంబ భూమి వివాదాల నేపథ్యంలో త్రిపురారం మండలం నీలయిగూడెం కి చెందిన గుర్రం నవనీత, గుర్రం రమేష్, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, పంతంగి గ్రామానికి చెందిన అంగడి రేణుక, అదే మండలం రెడ్డిబావిగూడెం కు చెందిన గుండ్లపల్లి స్వామి, ఇబ్రహీంపేట్ గ్రామానికి చెందిన రుద్రాక్షి మహేష్, నిమ్మల శశికళ, నిమ్మల వెంకన్న, రుద్రాక్ష నరసింహా లు తల్లి కూతుర్లను మట్టుపెట్టి ఆస్తి కొట్టేయాలని పథకం వేశారు. పథకంలో భాగంగా గ్రామ




శివారులో గల పామాయిల్ తోట వద్దకు పని కోసం వెళ్లిన మృతులు సుమలత లావణ్యలను నిందితులు వెంబడించి హఠాత్తుగా దాడి చేసి కారంపొడి చల్లి చున్నీలతో గొంతు బిగించి, ఊపిరాడకుండా చేసి హతమార్చారు. అనంతరం అక్కడి నుండి పరారయ్యారు. కేసు ఛాలెంజ్ గా తీసుకున్న హాలియా ఇంచార్జ్ సీఐ బి శ్రీను నాయక్ ఆధ్వర్యంలో త్రిపురారం హాలియా ఎస్సైలు కే నరేష్, బి సాయి ప్రశాంత్ లు సాంకేతిక ఆధారాలు, సెల్ ఫోన్ వివరాలు, గోప్య సమాచారంతో చాకచక్యంగా కేసును చేదించి ఐదుగురు నిందితులను అరెస్టు చేయగా, నిమ్మల శశికళ నిమ్మల వెంకన్న రుద్రాక్షి నరసింహ లు పరారీలో ఉన్నారని త్వరలోనే వారిని పట్టుకుంటామని తెలిపారు. తక్కువ సమయంలోనే కేసును చేదించిన సీఐ, ఎస్ఐల తోపాటు సిబ్బంది కే కృష్ణ, కోటి,శివ,ముని, కె వెంకటేశ్వర్లు, రమేష్ క్లూస్ టీం సభ్యులను డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. వైద్య పరీక్షల అనంతరం నిందితులను కోర్టులో హాజరు పరుస్తున్నట్లు తెలిపారు.

# కేకే కమిటీని వ్యతిరేకించండి : పెంట సత్యం

రాజపేట మే: 19( ప్రజా జ్యోతి ) రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులను పూర్తిగా అవమానపరిచే విధంగా ప్రవర్తిస్తున్నదని రాష్ట్ర టి యు జె ఎస్ సి రాష్ట్ర కమిటీ సభ్యులు పెంట సత్యనారాయణ ఆరోపించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వాన్ని అనేక రకాల కష్ట నష్టాలను ఎదుర్కొని, చాలా బాధలను అనుభవించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమకారుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, ప్రభుత్వం పనికిరాని కమిటీలతో కాలయాపన చేయొద్దని, కేకే కమిటీలో అన్ని ఉద్యమ సంఘాల నాయకుల పేర్లు చేర్చుకోవాలని, మహిళలు అసలే లేరని, మహిళలను కూడా అవమానపరిచే విధంగా వ్యవహరిస్తున్నదని, ప్రభుత్వం తీరు



బాగాలేదని మాట్లాడుతూ, అవసరమైతే జిల్లాలో, మండలాలలో, గ్రామాలలో ఉన్న అన్ని రకాలుగా ఉన్న తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలని, మొదటగా అందరూ చెప్పిన విధంగానే అమరవీరుల కుటుంబాలను, జైలు జీవితం గడిపిన కుటుంబాలను, మరియు కేసులు ఉన్నవారిని ఎఫ్ఐఆర్ రికార్డ్ లో పేర్లు నమోదు అయిన వారిని, బైండోవర్ కేసులో ఉన్న వారిని, పేపర్ కటింగ్ లు ఉన్న వారిని, వెనుక ఉండి తెలంగాణ ఉద్యమానికి సహకరించిన వారిని కూడా అందరిని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులుగా గుర్తించి వారికి అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని రాష్ట్ర టి యు జె ఎస్ సి రాష్ట్ర కమిటీ సభ్యులు పెంట సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. అన్ని రకాల కష్టనష్టాలను ఎదుర్కొని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమకారులను ప్రభుత్వం ఈ విధంగా అవమానపరచడం సరైన విధానం కాదని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ, లేనిపక్షంలో అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసాడు.

# వీధి కుక్కలు.. ప్రజల ప్రాణాల భద్రతా అంశంగా పరిగణించండి: సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ,**

బహిరంగ ప్రదేశాల్లో వీధి కుక్కలను తొలగించాలంటూ గతంలో జారీ చేసిన ఆదేశాలను ఉపసంహరించాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. గతంలో జారీ చేసిన ఆ ఉత్తర్వులను సవరించాలని చేసిన విజ్ఞప్తిని కూడా సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. స్కూల్, కాలేజీ, రైల్వే స్టేషన్, బస్టాండ్ తదితర బహిరంగ ప్రదేశాల్లో కుక్కలను తొలగించాలంటూ జంతు ప్రేమికులు దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు మంగళవారం విచారించి ంది. ఈ సందర్భంగా జంతు సంక్షేమ బోర్డు దాఖలు చేసిన అన్ని పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ సందర్భంగా తన తీర్పులో.. పలు కీలక అంశాలను సుప్రీంకోర్టు ప్రస్తావించింది. వీధి కుక్కల సమస్యను జంతు సంక్షేమ అంశంగా కాకుండా ప్రజల ప్రాణాల భద్రతకు సంబంధించిన అంశంగా పరిగణించాలని పిటిషనర్లకు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.యానిమల్ వెల్ఫేర్ బోర్డ్ ఆఫ్ ఇండియా రూపొందించిన నియమావళిని సమర్థవంతంగా అమలు చేయడం కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీంకోర్టు సూచించింది. ప్రతి జిల్లాలో కనీసం ఒక పూర్తి స్థాయి యానిమల్ బర్త్ కంట్రోల్ (ఏబీసీ) కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని స్పష్టం చేసింది. జనాభాను దృష్టిలో ఉంచుకొని అవసరమైతే జిల్లాలో ఈ కేంద్రాల సంఖ్యను పెంచాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించింది. యానిమల్ వెల్ఫేర్ బోర్డ్ ఆఫ్ ఇండియా నిబంధనలు కచ్చితంగా అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది.ప్రజల భద్రత దృష్టిలో ఉంచుకుని స్కూళ్లు, కాలేజీలు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లతోపాటు ఇతర ప్రదేశాల్లో కూడా ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. దేశవ్యాప్తంగా యాంటీ రేబిస్ మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. రహదారులపై సంచరించే పశువుల సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియాకు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.జాతీయ రహదారులపై తిరిగే జంతువుల సమస్యల పర్యవేక్షణ కోసం ప్రత్యేక మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఎన్‌హెచ్ఏఐ (చీనూ×)ను కోరింది. రేబిస్ బారిన పడిన లేదా మానవుల ప్రాణాలకు ముప్పుగా పరిణమించే ప్రమాదకర కుక్కల విషయంలో చట్టబద్ధంగా అనుమతించిన చర్యలు తీసుకోవచ్చని సుప్రీంకోర్టు ఈ సందర్భంగా స్పష్టం చేసింది. కోర్టు ఆదేశాల అమలు కోసం విధులు నిర్వహించే ఉద్యోగులకు తగిన రక్షణ కల్పించాలని ప్రభుత్వాలకు సూచించింది. విధులు నిర్వర్తించే క్రమంలో వారిపై బలవంతపు చర్యలు తీసుకోవద్దని సుప్రీంకోర్టు ఆదేశించింది.

# భారత పర్యటనకు రష్యా అధ్యక్షుడు..

**న్యూఢిల్లీ:**

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్ లో పర్యటించనున్నారు. పుతిన్, భారత పర్యట షెడ్యూల్ ను క్రెమ్లిన్ సహాయకుడు యూరి ఉషకోవ్ మంగళవారం తెలిపారు. సెప్టెంబర్ 12, 13 తేదీలలో న్యూఢిల్లీలో జరిగే బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశానికి హాజరవుతారని చెప్పారు. ఒక ఏడాదిలో పుతిన్ భారత్ లో పర్యటించడం ఇది రెండోసారి. 2025 డిసెంబర్‌లో జరిగిన 23వ భారత్-రష్యా వార్షిక శిఖరాగ్ర సమావేశానికి హాజరయ్యేందుకు న్యూఢిల్లీకి వచ్చారు. “మరింత సమ్మిళిత, సుస్థిర పాలన కోసం గ్లోబల్ సౌత్ సహకారాన్ని బలోపేతం చేయడం” అనే ఇతివృత్తంతో జరిగిన 17వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో భాగంగా, బ్రిక్స్ నాయకులు గత ఏడాది జూలైలో బ్రెజిల్‌లోని రియో ??డి జనీరోలో చివరిసారిగా సమావేశమయ్యారు. ఈ నెల ప్రారంభంలో, రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమావేశానికి హాజరయ్యేందుకు భారత్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో కీలక చర్చలు జరిపారు.

# రాజాపేట లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

**రాజాపేట, మే 19 (ప్రజా జ్యోతి )**

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం లో లబ్ధిదారులు పాల్గొని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతుల మీదుగా అందుకున్నారు. మంగళవారం యాదగిరిగుట్టలో జరిగిన కార్యక్రమంలో రాజపేట మండలంలోని పలు గ్రామాల లబ్ధిదారులు చెక్కులు అందుకొని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు చెప్పారు. రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, మేడిశెట్టి సురేష్, చల్లూరు గ్రామ ఉపసర్పంచ్ బొంత సుధాకర్, మెండు సంతోష్ రెడ్డి, మహేశ్వరం సుధాకర్, బొంత సుధాకర్ తదితరులున్నారు. పారుపల్లి, నెమిల, సింగారం, జాల సింగారం, పుట్టగూడెం, బేగంపేట, కుర్రారం, చల్లూరు, రాజాపేట , బొందుగుల, కొండ్రెడ్డి చెరువు, కాసగూడెం, పాముకుంట, కల్వపల్లి,



రేణికుంట, దూది వెంకటాపురం తదితర గ్రామాలకు చెందిన వారు చెక్కులు అందుకున్నారు.